ఒడ్డుగూడెం అడవుల్లో మావోయిస్టుల డంప్..

- పక్కా సమాచారంతో పోలీసుల తనిఖీలు

ఎస్ఎల్ఆర్ తుపాకులు... స్నింగ్ ఫీల్డ్ రైఫిల్ తూటాలు స్వాధీనం

03

అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శుక్రవారం 08, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :233 | పేజీలు :05

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని నివాసంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

_ అక్షరదర్బార్, హన్మకొండ

ఖజానాకు చిల్లు!

భూపాలపల్లి మున్సిపాలిటీలో అక్రమ దందా

చక్రం తిప్పిన 'ఒకేఒక్కడు' తో పాటు కొందరు పొలిటిషియన్స్

- కొద్ది నెలల క్రితం తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు బహిరంగ టెండర్
- వేలం మమ అనిపించి తమను సంప్రదించిన వ్యక్తులకు తక్కువ మొత్తానికి తైబజార్, అంగళ్ల కేటాయింపు
- ముందుగానే కుదిరిన డీల్ మేరకు ముడుపులు నొక్కేసిన అక్రమార్కులు
- మున్సిపాలిటీకి సమకూరే ఆదాయానికి రూ.లక్షల్లో గండి
- ఇలాంటివెన్నో ప్రభుత్వ నిఘా విభాగాల ఆరాతో వెలుగులోకి

అక్రమార్జనే లక్ష్యంగా పెట్టుకున్న భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం సర్కారు ఖజానాకు చిల్లు పెడుతున్నారు. ఇంటి పన్నుల రూపంలోనే కాకుండా తైబజార్, అంగళ్ల (సంతల) ద్వారా ఈ మునిసిపాలిటీకీ సమకూరే ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అదే జరిగినట్లు తెలిసింది. కొద్ది నెలల క్రితం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు జరిపిన బహిరంగ వేలం మమ అనిపించి తమను సంప్రదించిన వ్యక్తులకు తైబజార్, మూడు అంగళ్ల కాంట్రాక్టును తక్కువ అమౌంట్ పై అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీసులోని 'ఒకేఒక్కడు' తోపాటు కొందరు పొలిటిషియన్స్ చక్రం తిప్పినట్లు తెలిసింది. అయితే అక్రమార్కులు తాము ఆశించిన డబ్బు నొక్కేయగా తైబజారు, సంతల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని మున్సిపాలిటీ రూ.లక్షల్లో కోల్పోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. ఇలా వివిధ రూపాల్లో ఏటా మునిసిపాలిటీ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతుందని ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది.

- అక్షరదర్బార్, నిఘావిభాగం

02

ఏసీబీ దూకుడు

- అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్న లంచగొండి ఆఫీసర్లు
- పక్కాగా ట్రాప్ చేసి పట్టుకుంటున్న అధికారులు
- వరుస ఘటనలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు
- టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు పెరుగుతున్న కాల్స్..

04

తెలంగాణలో అవినీతి నిరోధకశాఖ దూకుడు పెంచింది. నిత్యం ఏదో ఒకచోట దాడులు చేస్తూ.. లంచగొండి అధికారుల భరతం పడుతోంది. అక్రమార్కులను కటకటాలకు పంపుతోంది. రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకుంటున్న ఏసీబీ రైడ్స్ చర్చనీయాంశమవుతున్నాయి. ఇటీవల రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, రిజిస్ట్రేషన్లు, నీటిపారుదల, విద్యుత్, పశుసంవర్ధకశాఖ, విద్యాశాఖ.. ఇలా అన్ని డిపార్ట్‌మెంట్లపై ఏసీబీ ఫోకస్ పెంచింది. ఆయా శాఖల్లోని అవినీతి తిమింగళాలను వలపన్ని పట్టుకుంటూ అవినీతి అధికారుల్లో దడ పుట్టిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో 100 అవినీతి కేసులు నమోదుకాగా, 2024 జనవరి నుంచి ఆగస్టు వరకే (ఎనిమిది నెలలు) ఏసీబీ 109 మంది అవినీతి అధికారుల ఆటకట్టించడం గమనార్హం. సెప్టెంబర్, అక్టోబర్‌తోపాటు ఈనెలలో మరికొందరు లంచగొండి ఆఫీసర్లు ఎక్కడో ఓ చోట పట్టుబడుతూనే ఉన్నారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే.. 1064 నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు. - అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఎవరు అడ్డు వస్తారో రండి..

- బుల్డోజర్ కింద తొక్కుకుంటూ పోత..
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతా..
- 30 రోజుల్లోనే డిజైన్లు ఖరారు..
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వలిగొండ మండలంలో మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్ర..
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు..

05

రిపోర్టర్లు కావలెను

సంచలన కథనాలతో నిత్య నూతనంగా వెలువడుతున్న అక్షర దర్బార్ దినపత్రికలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఖాళీగా ఉన్న సెంటర్లలో రిపోర్టర్లుగా పనిచేయాలనుకుంటున్న వారికి ఇదే మా ఆహ్వానం..

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి.

ఆసక్తి గల వారు వివరాలను 9581856444 నంబర్‌కు వాట్సాప్ చేయండి

అక్షర దర్బార్ www.aksharadarbar.com voice of the people

ఖాళీగా ఉన్న డేట్‌లైన్లు

వరంగల్ | జనగామ | స్టేషన్ ఘన్‌పూర్ | భూపాలపల్లి

మహబూబాబాద్ | మరిపెడ | వర్ధన్నపేట | ములుగు | ఏటూరు నాగారం | ఎల్కతుర్తి

శుక్రవారం
08.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- కొద్ది నెలల క్రితం తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు బహిరంగ టెండర్
- వేలం మమ అనిపించి తమను సంప్రదించిన వ్యక్తులకు తక్కువ మొత్తానికి తైబజార్, అంగళ్ల కేటాయింపు
- చక్రం తిప్పిన 'ఒకేఒక్కడు' తో పాటు కొందరు పొలిటిషియన్స్
- ముందుగానే కుదిరిన డీల్ మేరకు ముడుపులు నొక్కేసిన అక్రమార్కులు
- మున్సిపాలిటీకి సమకూరే ఆదాయానికి రూ.లక్షల్లో గండి
- ఇలాంటివెన్నో ప్రభుత్వ నిఘా విభాగాల ఆరాతో వెలుగులోకి

ఖజానాకు చిల్లు!

భూపాలపల్లి మున్సిపాలిటీలో అక్రమ దందా

అక్షరదర్బార్, నిఘావిభాగం
అక్రమార్జనే లక్ష్యంగా పెట్టుకున్న భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలోని కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం సర్కారు ఖజానాకు చిల్లు పెడుతున్నారు. ఇంటి పన్నుల రూపంలోనే కాకుండా తైబజార్, అంగళ్ల (సంతల) ద్వారా ఈ మునిసిపాలిటీకి సమకూరే ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా అదే జరిగినట్లు తెలిసింది. కొద్ది నెల క్రితం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు జరిపిన బహిరంగ వేలం మమ అనిపించి తమను సంప్రదించిన వ్యక్తులకు తైబజార్, మూడు అంగళ్ల కాంట్రాక్టును తక్కువ అమౌంట్ పై అప్పగించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీసులోని 'ఒకేఒక్కడు' తోపాటు కొందరు పొలిటిషియన్స్ చక్రం తిప్పినట్లు తెలిసింది. అయితే అక్రమార్కులు తాము ఆశించిన డబ్బు నొక్కేయగా తైబజారు, సంతల ద్వారా రావాల్సిన ఆదాయాన్ని మున్సిపాలిటీ రూ.లక్షల్లో కోల్పోవాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది. ఇలా వివిధ రూపాల్లో ఏటా మునిసిపాలిటీ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతుందని ప్రభుత్వ నిఘా విభాగాల దృష్టికి వచ్చినట్లు తెలిసింది.

- జూన్ లో నోటిఫికేషన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో తైబజార్ తో పాటు మూడు అంగళ్లు ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు కేటాయించేందుకు ఇక్కడి మున్సిపాలిటీ ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడానికి ముందు నోటిఫికేషన్ జారీ చేసి బహిరంగ వేలం నిర్వహించాల్సి ఉంది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆరంభానికి ముందు పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు మున్సిపాలిటీ బహిరంగ వేలం నిర్వహించలేకపోయింది. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గత జూన్ లో 9 నెలల టెండర్ కోసం నోటిఫికేషన్ జారీ చేసి చివరి వారంలో తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణకు బహిరంగ వేలం జరిపింది. నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లు కొందరు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు మున్సిపాలిటీ నిర్ణయించిన డబ్బు చెల్లించారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ ఆఫీసులో అన్నీ తానై వ్యవహరిస్తున్న ఉద్యోగుల్లోని 'ఒకేఒక్కడు' తోపాటు కొందరు పొలిటిషియన్స్ రంగంలోకి దిగారు. బహిరంగ వేలంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. బహి వేలంలో నామమాత్రంగా మాత్రమే పాల్గొనాలని వార్నింగ్ ఇచ్చే రీతిలో చెప్పారు. దీంతో సదరు కాంట్రాక్టర్లు నామమాత్రంగా రూ.వేలల్లో మాత్రమే తైబజార్, మూడు అంగళ్లకు పాట పాడి విరమించుకున్నారు. మున్సిపాలిటీ నిర్ణయించిన మేరకు ఆ కాంట్రాక్టర్లు డబ్బు పాట పాడనందున మున్సిపాలిటీ ఇక్కడి తైబజారు, 3 అంగళ్ల నిర్వహణ బాధ్యతలను ఇతరులకు కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

- తక్కువ మొత్తానికి...

ప్రతి ఆర్థిక సంవత్సరం టెండర్ పద్ధతిన తైబజార్ ద్వారా రూ.9 నుంచి రూ.10 లక్షలు, మూడు అంగళ్ల ద్వారా రూ.7నుంచి రూ.8 లక్షల ఆదాయం మున్సిపాలిటీకి వస్తుందని ఒక అంచనా ఉంది. అయితే మున్సిపాలిటీ ఆఫీసులోని 'ఒకే ఒక్కడు', కొందరు పొలిటిషియన్స్ కలిసి బహిరంగ వేలంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లకు పథకం ప్రకారం హెచ్చరికల సూచనలు చేసిన దృష్ట్యా మున్సిపాలిటీ ప్రత్యామ్నాయంగా వచ్చే మార్చి నెల వరకు.. అంటే తొమ్మిది నెలలపాటు తైబజారు, మూడు అంగళ్ల నిర్వహణ బాధ్యతలను ఇతరులకు అప్పగించేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో తైబజారును తక్కువ మొత్తానికి సుమారు రూ.2.49 లక్షలు, మూడు అంగళ్లను రు.3 లక్షల 6వేలకు ఇతరులకు అప్పగించింది. తైబజార్, మూడు అంగళ్ల నిర్వహణ కాంట్రాక్టు పొందిన వ్యక్తులు ఈ వ్యవహారంలో చక్రం తిప్పిన 'ఒకేఒక్కడు', పొలిటిషియన్స్ ను ముందుగానే సంప్రదించి డీల్ కుదుర్చుకుని ముడుపులను ముట్ట జెప్పినట్లు తెలిసింది. మున్సిపాలిటీ పాలకవర్గంలోని మెంబర్స్ కొందరు వ్యతిరేకించినప్పటికీ తక్కువ మొత్తంలో తైబజార్, అంగళ్ల నిర్వహణ బాధ్యతలను పొందిన వ్యక్తులే ప్రస్తుతం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇలాంటి అక్రమాల వల్ల మున్సిపాలిటీ ఆ పెద్ద మొత్తంలో ఆదాయాన్ని కోల్పోతున్నట్లు సమాచారం. ఈ అక్రమ దందాకు తానే తందాన అనే రీతిలో సహకరిస్తున్న ఓ అధికారి వెహికల్ కి అక్రమార్కులు ఈఎంఐ పేర వాయిదాలను చెల్లిస్తున్నారని ప్రభుత్వ నిఘా విభాగాల అధికారుల చెవిన పడినట్లు తెలిసింది.

అవగాహన కల్పిస్తున్న ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్

ఎయిడ్స్ పై అవగాహన

అక్షర దర్బార్,మహాదేవపూర్ : ఎయిడ్స్ వ్యాధి ప్రబలకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ సుస్మిత అధ్యక్షతన జరిగిన ఆశా డే కార్యక్రమంలో ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ చాప కింద నీరుల ప్రబలుతుందని మన ప్రాంతంలో రిస్క్ పాపులేషన్ సమూహాలైన ట్రక్ డ్రైవర్లు ఇతర ప్రాంతాల నుండి ఇసుక క్వారీల వద్దకు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ ప్రబలే ప్రమాదం ఉందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల సాధారణ ప్రజానీకం తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ రమ్య, పి హెచ్ ఎన్ సూపర్వైజర్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ రాజ రమణయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు గోపాలగిరి విద్యార్థిని ఎంపిక

అక్షర దర్బార్,తొర్రూరు: మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వెన్నమాల నరేష్ కుమార్–రజిత దంపతుల కుమార్తె వెన్నమాల దక్షిక ఇటీవల జరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలో జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో విద్యార్థిని దక్షికను సన్మానించారు. ఈ సందర్భంగా మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ...నిరుపేద కుటుంబం నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఉమేష్, రాష్ట్ర ట్రెజరర్ నవీన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా సభ్యులు రామారాజు, వీరస్వామి, మహేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

అక్షరదర్బార్, హన్మకొండ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కేక్ కట్‌చేసి రేవంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

స్థానికులకే ఇండ్ల స్థలాలను కేటాయించాలి

అక్షర దర్బార్, కేసముద్రం: భూక్యారాం తండాలో సర్వే నెం.399 లో గల ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలను స్థానికులకే కేటాయించాలని భుక్యారాం తండావాసులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తండాలోని ఎస్సీ,ఎస్టీ నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని కాదని కేసముద్రం స్టేషన్లోని అగ్రవర్ణ కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా నివాసం ఉండే నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రవి, సత్తి, రాజు, నెహ్రూ, చంద్రి తదితరులు పాల్గొన్నారు.

ఒడ్డుగూడెం అడవుల్లో
మావోయిస్టుల డంప్..

పక్కా సమాచారంతో పోలీసుల త నిఖీలు

ఎస్ ఎల్ ఆర్ తుపాకులు, స్వింగ్ ఫీల్డ్ రైఫిల్ తూటాలు స్వాధీనం

అక్షరదర్బార్, ములుగు : ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలోని ఒడ్డుగూడెం అడవుల్లో తుపాకులు. బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఎల్ ఆర్ తుపాకులు. స్వింగ్ ఫీల్డ్ రైఫిల్ 165 తూటాలను డంప్ నుండి స్వాధీనం చేసుకున్నామని ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్ వెల్లడించారు. వట్టే వాగు దట్టమైన అడవుల్లో మావోయిస్టు పార్టీ ఆయుధాల డంపు ఉందని పోలీసులకు విశ్వనీయ సమాచారం అందిందని, ప్రత్యేక బలగాలతో అనుమానాస్పద ప్రాంతాలను సోదాలు చేయగా నక్సల్స్ డంప్ లభ్యమైందని వెల్లడించారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోవాలని, వారికి ప్రభుత్వం తరపున పునరావాసం కల్పిస్తామని సూచించారు.

వివరాలు వెల్లడిస్తున్న ములుగు ఎస్పీ డాక్టర్ శబరిష్

కాళేశ్వరం లో దొంగల బెడద

భయాందోళనలో ప్రజలు

పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్

అక్షర దర్బార్,మహాదేవపూర్: మండలంలోని కాళేశ్వరం గ్రామంలో దొంగల బెడద తో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని దుబ్బగూడెంలో గత రెండు రోజుల క్రితం బద్ది లక్ష్మి అనే గ్రామస్తురాలు ఇంట్లో దొంగలు పడి 80 తులాల వెండి, అర తులం బంగారం, 22 వేల నగదు దోచుకెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు కథనం ప్రకారం గత ఐదు రోజుల క్రితం మంచిర్యాల తన బంధువుల ఇంటికి వెళ్ళగా తిరిగి వచ్చేసరికి ఇంటి వెనకాల తలుపులు తెరిచి ఉండటంతో ఆందోళన చెందిన ఆమె బీరువా తెరిచి చూడగా తన వెండి బంగారం నగదు దోచుకెళ్లినట్లు తెలిపింది. కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో పోలీసులు ఫింగర్ ప్రింట్స్ తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా కాళేశ్వరంలో గతంలో ఓ కిరాణా షాప్ లో, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సైతం గతంలో దొంగతనాలు జరిగాయి దీంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా పోలీసులు నిగా పటిష్ఠం చేసి దొంగల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

పరిశీలిస్తున్న పోలీసులు

నివాళులర్పించిన 15వ వార్డ్ కౌన్సిలర్

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని 15 వ వార్డ్ కు చెందిన నర్సిన వైకుంఠం సతీమణి రాజ్యలక్ష్మి శుక్రవారం ఉదయం అకాల మరణం చెందగా 15 వార్డు కౌన్సిలర్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి శుక్రవారం రాజ్యలక్ష్మి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న 15వ వార్డు కౌన్సిలర్ సుజాత తిరుపతిరెడ్డి

కాస్పియన్ సీడ్స్ రైతు క్షేత్ర ప్రదర్శన..

-అభినవ్ వరి వంగడంతో అధిక దిగుబడి.

అక్షర దర్బార్ కేసముద్రం : మండలంలోని యారా వెంకట్ రెడ్డి చేనులో కాస్పియన్ సీడ్స్ వారి అభినవ్ రీసెర్చ్ వరి వంగడంపై క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి నలుమూల గ్రామాల నుండి 150 మంది రైతులు క్షేత్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ మార్కెట్ సేల్స్ ఆఫీసర్ రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ... అభినవ్ రీసెర్చ్ వరి చీడపీడలను సంవర్ధవంతంగా తట్టుకొని ఒక్కో గొలుసుకి 350 నుంచి 385 గింజలు ఉంటాయని, అధిక దిగుబడి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ సేల్స్ ఆఫీసర్ ఏలేందర్, మరియు అయినవోలు ఎంప్లాయ్ లక్ష్మణ్, వెంకటేశ్వర ఫెర్టిలైజర్ కేసముద్రం దినేష్ మరియు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కేసముద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీనాయక్

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీ నాయక్

అక్షర దర్బార్, కేసముద్రం : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యతగల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,రావుల మురళి, డైరెక్టర్లు బండారు దయాకర్, వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి బుగులోని జాతర బ్రహ్మోత్సవాలు

ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించిన ఈవో శ్రీనివాస్, చైర్మన్ వెంకటస్వామి

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రతి యేడు నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి జరిగే శ్రీ బుగులోనీ వేంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 18 వరకు జరగనున్నాయి. దీంతో జాతర బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా పలువురు జిల్లా అధికారులను శుక్రవారం జాతర ఈవో బిల్ల శ్రీనివాస్, చైర్మన్ రొంటాల వెంకటస్వామి పలువురు నాయకులతో కలిసి ఎంపీ కడియం కావ్య, ఎస్పీ కిరణ్ ఖరే ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు ఓఎస్డీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్ రావు, ట్రాన్స్ కో డీఈ పాపిరెడ్డి, సింగరేణి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, వివిధ శాఖల అధికారులను కలిసి జాతర ఆహ్వాన పత్రిక ను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,జిల్లా నాయకులు గంగుల రమణారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు మంతెపురి తిరుపతి,కోశాధికారి పల్నాటి శ్రీనివాస్ ,జాతర మాజీ చైర్మన్ కదారి జనార్ధన్ ,సిబ్బంది అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు.



ఎంపీ కావ్యకు ఆహ్వాన పత్రికను ఇస్తున్న సభ్యులు

గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

అక్షర దర్బార్, శాయంపేటనిన్న రాత్రి శాయంపేట మండలం పెద్ద కోడేపాక గ్రామం లో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న పాలకుర్తి సారయ్య (52),కోగిల సమ్మమ్మ (56) లను అరెస్ట్ చేసి వారి వద్దనుండి (12)లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగింది. శుక్రవారం నాడు వారిని శాయంపేట తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది. వీరితో పాటు పాత కేసులలో ముద్దాయిగా ఉన్న సూర్య నాయక్ తండాకు చెందిన మాలోత్ దేవుసింగ్ ను కూడా తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై సులోచన, కానిస్టేబుల్స్ విజయకుమార్,రవీందర్, పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత..

వాహనంతో పాటు ఇద్దరి అరెస్ట్

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలోని చౌటుపర్తి గ్రామంలో గురువారం రాత్రి 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. గ్రామంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్ పో ర్స్ ఏసీపీ మధుసూదన్ ఆదేశాల మేరకు సీఐ రంజిత్ సిబ్బం దితో కలిసి లోడుతో వెళ్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. బి య్యం విలువ రూ.52వేలు ఉంటుందని తెలిపారు. నిందితులు పరిశవేణి కుమార స్వామి, పస్తం శ్రీధర్ చర్లపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. నిందితులను అరెస్టు చేసి పట్టుకున్న బియ్యాన్ని పరకాల పోలీసులకు అప్పగించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్న లంచగొండి ఆఫీసర్లు
- పక్కాగా ట్రాప్ చేసి పట్టుకుంటున్న అధికారులు
- వరుస ఘటనలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు
- టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు పెరుగుతున్న కాల్స్..

ఏసీబీ దూకుడు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: తెలంగాణలో అవినీతి నిరోధకశాఖ దూకుడు పెంచింది. నిత్యం ఏదో ఒకచోట దాడులు చేస్తూ.. లంచగొండి అధికారుల భరతం పడుతోంది. అక్రమార్కులను కటకటాలకు పంపుతోంది. రాష్ట్రంలో వరుసగా చోటు చేసుకుంటున్న ఏసీబీ రైడ్స్ చర్చనీయాంశమవుతున్నాయి. ఇటీవల రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, రవాణా, రిజిస్ట్రేషన్లు, నీటిపారుదల, విద్యుత్, పశుసంవర్ధకశాఖ, విద్యాశాఖ.. ఇలా అన్ని డిపార్ట్‌మెంట్లపై ఏసీబీ ఫోకస్ పెంచింది. ఆయా శాఖల్లోని అవినీతి తిమింగళాలను వలపన్ని పట్టుకుంటూ అవినీతి అధికారుల్లో దడ పుట్టిస్తోంది. గడిచిన నాలుగేళ్లలో 100 అవినీతి కేసులు నమోదుకాగా, 2024 జనవరి నుంచి ఆగస్టు వరకే (ఎనిమిది నెలలు) ఏసీబీ 109 మంది అవినీతి అధికారుల ఆటకట్టించడం గమనార్హం. సెప్టెంబర్, అక్టోబర్‌తోపాటు ఈనెలలో మరికొందరు లంచగొండి ఆఫీసర్లు ఎక్కడో ఓ చోట పట్టుబడుతూనే ఉన్నారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే.. 1064 నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ అధికారులు సూచిస్తున్నారు.

నేడు నిజామాబాద్ జిల్లాలో ఎస్సై..

నిజామాబాద్ జిల్లాలోని వర్ని ఎస్సై కృష్ణ కుమార్ ఇవాళ ఏసీబీ వలకు చిక్కారు. ఓ వ్యక్తి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. వర్నిలో భూవివాదం జరిగింది. అందులో ఓ వ్యక్తి తన పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయవద్దని ఎస్ఐని కోరాడు. దీంతో రూ.50 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత ఇచ్చుకో లేనని బాధితుడు చెప్పాడు. రూ.20 వేలు ఇస్తానని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు బాధితుడు లంచం ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.

నిన్న మహబూబ్ నగర్ డీఈవో..

మహబూబ్ నగర్ జిల్లా డీఈవో రవీందర్ ఒక ఉపాధ్యాయుడి భర్త నుంచి లంచం తీసుకుంటూ.. ఏసీబీకి పట్టుబడ్డాడు. టీచర్‌కు దక్కాల్సిన సీనియారిటీ దక్కకపోవడంతో తనకు న్యాయం చేయాలని పలుమార్లు డీఈవోకు విజ్ఞప్తి చేశారు. అయితే.. అందుకు డీఈవో 50 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో ఆ టీచర్, ఆమె భర్త ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పథకం ప్రకారం గురువారం ఉదయం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఉన్న డీఈవో ఇంటికి వెళ్లి.. 50 వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. డీఈవోను అదుపులోకి తీసుకొని రూ. 50 వేలు స్వాధీనం చేసుకున్నారు.

రేగళ్ల పంచాయతీ కార్యదర్శి..

నవంబర్ 5వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి పుల్లయ్యను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం ఎన్‌వోసీ ఇవ్వడానికి పుల్లయ్య రూ.18 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా.. పథకం ప్రకారం రూ.18 వేలు ఇస్తుండగా పుల్లయ్యను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు.

ఆసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు..

ఈనెల 2వ తేదీన కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇద్దరు లంచగొండి అధికారులను ఏసీబీ టీమ్ పట్టుకుంది. ఓ వ్యక్తి రూ.9.10 లక్షల విలువైన సీసీ రోడ్డు పనులు చేశారు. దానికి సంబంధించిన చెక్కును ఇవ్వడానికి పోచంలొద్ది (గ్రామ పంచాయతీ) ప్రత్యేక అధికారి డీ తిరుపతి, జందాగూడెం, పోచంలొద్ది గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.శేఖర్ రూ.12 వేల లంచం డిమాండ్ చేశారు. డబ్బులు ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు వీరిద్దరినీ పట్టుకున్నారు.

కొత్తగూడెం మెడికల్ కాలేజీలో..

గతనెల 29న కొత్తగూడెం మెడికల్ కాలేజీలో రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా కళాశాల ఏవో ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మెడికల్ కాలేజీలోని ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ సాలరీ బిల్లుల కోసం ఏవో ఖలీల్ రూ. 7 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో కళాశాలలో రూ. 3లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. కేసు నమోదుచేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

రాజేంద్రనగర్ ఏఈఈ..

అక్టోబర్ 29వ తేదీన హైదరాబాద్ నగరంలో మరో లంచగొండి అధికారిని ఏసీబీ బృందం పట్టుకుంది. చేసిన పనిని ఎంబుక్‌లో నమోదు చేయడం కోసం.. జీహెచ్ఎంసీ 11వ సర్కిల్, రాజేంద్రనగర్ ఏఈఈ వెంకొబా.. రూ.50 వేలు డిమాండ్ చేశారు. దీంతో పనులు చేసిన గుత్తేదారు.. ఏసీబీని ఆశ్రయించారు. డబ్బులు తీసుకుంటుండగా.. వెంకొబాను అధికారులు పట్టుకున్నారు.

గత నెల 23న లైన్ ఇన్స్పెక్టర్..

అక్టోబర్ 23న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఎలక్ట్రిసిటీ లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కరకవాగు గ్రామానికి చెందిన వ్యక్తిని విద్యుత్ సరఫరా విషయంలో రూ.26 వేలు డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు పట్టుకున్నారు. లైన్ ఇన్స్పెక్టర్‌పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఇలా.. ప్రతీరోజూ ఏదో ఒకచోట అధికారులు దాడులు చేసి.. లంచగొండి ఆఫీసర్లను పట్టుకుంటున్నారు. ఎవరైనా అధికారి డబ్బులు డిమాండ్ చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

టెంపుల్ బోర్డు..

- టీటీడీ తరహాలో యాదగిరి గుట్ట ..
- వైటీడీఏ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- యాదాద్రి పేరు మార్పుపై కీలక నిర్ణయం

అక్షరదర్బార్, హైదరాబాద్ : తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేడు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన వైటీడీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో రేవంత్ రెడ్డి యాదాద్రి పేరును యాదగిరి గుట్టగా మారుస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో యాదాద్రి ఆలయ అభివృద్ధికి కూడా సంచలన నిర్ణయం ప్రకటించారు. తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ తరహాలో యాదగిరిగుట్టలో టెంపుల్ బోర్డును కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యం ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

గోశాల సంరక్షణకు ప్రత్యేక పాలసీ..

ఇక గోశాల సంరక్షణకు ప్రత్యేకమైన పాలసీని తీసుకురావాలని, గో సంరక్షణ కోసం అవసరమైతే టెక్నాలజీని కూడా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. కొండపైన భక్తులు నిద్రించి, మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా అన్ని చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రస్తుతం యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొనసాగుతున్న విమాన గోపురం బంగారు తాపడం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, బ్రహ్మోత్సవాల నాటికి వీటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా దిగజర్ల శ్రీనివాస్

అక్షరదర్బార్, మరిపెడ: తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపిక య్యారు. దశాబ్ద కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలీల హక్కుల సాధనకు కృషి చేస్తున్న ఆయనకు రాష్ట్ర పద్మశాలి సంఘం స్టేట్ కమిటీలో స్థానం కల్పించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తన ఎంపికకు సహరించిన, రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- యథేచ్ఛగా క్రషర్ క్వారీల నిర్వహణ
- మైనింగ్ పేరుతో అక్రమ వ్యాపారం
- బాంబుల మోతతో దద్దరిల్లుతున్న సమీప గ్రామాలు
- దుమ్ము, ధూళితో వాతావరణ కాలుష్యం
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

గుట్టలు మాయం..

అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలంలో గుట్టలు మాయమైపోతున్నాయి. మైనింగ్ పేరుతో గుట్టలు మాయం చేసి అక్రమ వ్యాపారానికి మైనింగ్ మాఫియా తెరలేపింది. మండలంలోని 'ప్రగతి' కోసం పేరు మారిన వాగు అవతల గ్రామంలోని ఓ క్రషర్ నిర్వాహకుడు రెచ్చిపోతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. మమ్మల్ని అడిగే వారు లేరు.. అడ్డుకునే వారు అంతకన్నా లేరు.. అధికారం అండగా దోచేయడమే మా పని అన్నట్టు క్రషర్ నిర్వాహకుడు వ్యవహరిస్తున్నట్లు సమీప గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని మైనింగ్ అంతా కొంతమంది బడా వ్యక్తుల చేతుల్లో నడుస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.. నియోజకవర్గంలోని ఓ కీలక నేత అధికారంలోకి రాకముందు మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రషర్ క్వారీలను మూసివేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనింగ్ పై చర్యలు తీసుకోకపోవడంతో ఆ క్రషర్ నిర్వాహకుడి దోపిడీకి అడ్డుఅదుపు లేకుండా పోయిందని విమర్శలు వినబడుతున్నాయి. ప్రగతి కోసం గ్రామంలో ఉన్న క్రషర్ గురించి గ్రామపంచాయతీలో ఎలాంటి పత్రాలు లేవని అధికారులు చెప్పడం జరుగుతుంది.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

విస్తీర్ణం కంటే అధిక భాగంలో తవ్వకాలు సాగిస్తున్నాయని గనులు, మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. భారీ శబ్దాల బాంబ్ బ్లాస్టింగ్ వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు దుమ్ము ధూళీ విపరీతంగా విస్తరించి సమీప గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురువుతున్నారని, బాంబుల మోతలతో ఇండ్లు బీటలు బారుతున్నాయని ప్రజలు ఎంత మొరపెట్టుకున్నా.. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక ఎమ్మార్వో, మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎలాంటి విచారణ చేయకపోవడం వల్ల కనీసం అటువంటి వాటిపై కన్నెత్తి చూడకపోవడం వల్ల ఆయా శాఖల అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

బ్లాస్టింగ్ పై అనుమతులు తీసుకోవాలి

చిన్నపాటి బ్లాస్టింగ్ చేయాలన్న మైనింగ్ శాఖ అనుమతులు తీసుకోవాలి. అనుమతులు వచ్చిన తర్వాత రెవెన్యూ, పోలీస్ అధికారులకు అనుమతి పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రతిరోజు ఆ క్రషర్లలో బ్లాస్టింగ్ జరుగుతున్నా అధికారులు ఆ క్రషర్ పై కన్నెత్తి చూడడం లేదు. చిన్నపాటి బ్లాస్టింగ్ జరిగినా హడావుడి చేసే అధికారులు ఆ క్రషర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై చర్చనీయాంశమవుతోంది.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి బర్త్ డే వేడుకలు

-పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, శాయంపేట/రేగొండ : సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శాయంపేట, రేగొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి కేక్ కట్ చేశారు.

రక్తదానం చేసిన ఏఎంసీ చైర్మన్

అక్షర దర్బార్, పరకాల : సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎండీ అలీ రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మకంటి చంద్రమౌళి, మచ్చా సుమన్, మంద శ్యామ్, మడికొండ సంపత్, సాయి, రాజేష్, షఫీ, గౌస్, ఫుర్ఖాన్ పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే
- జిల్లా కేంద్రంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ప్రారంభం

ప్రారంభిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

అక్షరదర్బార్, హన్మకొండ: గంజాయి, డ్రగ్స్, ఆర్థిక నేరాలు, దొంగతనాలు, ప్రభుత్వ నిషేధిత అక్రమ వ్యాపారాల నియంత్రణే లక్ష్యంగా సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను జిల్లా కేంద్రంలో ప్రారంభించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్మడ్ రిజర్వు ప్రధాన కార్యాలయం సమీపంలో సీసీఎస్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరగాళ్లు ఎప్పటికప్పుడు నేరం చేసే విధానాన్ని మార్చుతూ, ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు తలెత్తితే పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. సీసీఎస్‌లో ప్రస్తుతం సీఐ, ఇద్దరు ఎస్ఐలు, హెడ్‌కాన్స్టేబుల్, కానిస్టేబుళ్లు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, ఎస్బీ ఇన్‌స్పెర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్, నగేశ్, రత్నం, ఎస్సైలు రమేష్, సాంబమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరు అడ్డు వస్తారో.. రండి..

- బుల్డోజర్ కింద తొక్కుకుంటూ పోత..
- మూసీ ప్రక్షాళన చేసి తీరుతా..
- 30 రోజుల్లోనే డిజైన్లు ఖరారు..
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- వలిగొండ మండలంలో మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్ర..
- భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు..

అక్షరదర్బార్, యాదాద్రి: మూసీ నది ప్రక్షాళనకు అడ్డుపడితే బీఆర్ఎస్ నాయకులను బోల్డోజర్ కింద తొక్కిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అడ్డుపడితే కుక్క చావు చస్తాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతే నీకు దుఃఖం వచ్చింది. మా బిడ్డలు కాలు వంకర, నడుము వంకరతో పుడితే వాళ్ల దుఃఖం నీకు పట్టట్లేదా... అని కేసీఆర్‌పై ఫైరయ్యారు. మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ ప్రారంభించారు. వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు 2.5 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. స్థానిక రైతుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డిపల్లిలో సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ నేతలపై నిప్పులు చెరిగారు.

బీఆర్ఎస్ లక్ష కోట్లు దోచుకుంది

అణుబాంబులతో జపాన్‌లోని నగరాలు ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నాయో, మూసీతో హైదరాబాద్ అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం కట్టి లక్ష కోట్లు బీఆర్ఎస్ దోచుకుందని, ప్రజలను దోచుకోవడమే ఆపార్టీకి తెలుసని మండిపడ్డారు. దగాపడ్డ తెలంగాణను బాగు చేసుకునే బాధ్యత తనపై ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. మూసీ నది ప్రక్షాళన చేయకపోతే తన జన్మ ఎందుకని సీఎం అన్నారు. మూసీ విషంగా మారిందని, బీఆర్ఎస్, బీజేపీలు మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటున్నాయన్నారు. జెండా, ఎజెండా పక్కనపెట్టి మూసీ ప్రక్షాళనకు సహకరించాలని కోరారు. ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతా.. ఎవరు అడ్డు వస్తారో రండి.. బుల్డోజర్‌తో తొక్కించి ముందుకెళ్తా.. 30 రోజుల్లో మూసీ ప్రక్షాళనకు డిజైన్లు ఖరారు చేస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. యాత్రలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.